


HAPPY Independence DAY

# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

శనివారం 24-1-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# కాంగ్రెస్‌లో వర్గాలు లేవ్

## ఉన్నది ఒకే ఒక వర్గం అది కాంగ్రెస్ వర్గం..!!



- 5 మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యం
- కేటీఆర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ అన్ని ఎన్నికల్లో ఓడి గల్లంతయ్యింది
- పటాన్ చెరు నియోజకవర్గం పరిధిలోని మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో
- రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి వ్యాఖ్య
- కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు లేవు నీలం మధు, కాట శ్రీనివాస్ స్పష్టం
- కొందరు నాయకులు అటు ఇటు కాకుండా ఎటుకాకుండా పోయారని వ్యాఖ్య

2లో

# వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి

- ద్విచక్ర వాహనాలు నడుపుతున్నప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ను ధరించాలి
- అరైవ్ అలైవ్ కార్యక్రమంలో వాహనదారులకు పలు సూచనలు చేసిన సైబరాబాద్ సీపీ రమేష్ రెడ్డి



7లో

# గోపాలనగర్‌లో హైడ్రా విస్తృత చర్యలు

- గత పది సంవత్సరాల బిఆర్ఎస్ నాయకుల కబ్జాల నుంచి గోపాల్ నగర్ కు విముక్తి
- కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు
- పార్కు స్థలాలు కబ్జాల నుంచి విముక్తి... కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుడు గాదె శివ



8లో

# పటాన్ చెరు కాంగ్రెస్ లో వర్గాలు లేవ్..!



**పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జనవరి 23:** ఆరు గ్యారంటీల హామీతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని విమర్శించుకుంటు, మాయ మాటలు చెబుతూ కేటీఆర్ తిరుగుతున్నడని మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి హెద్దేవా చేశారు. మరి కేటీఆర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ అన్ని ఎన్నికల్లో ఓడిపోయి గల్లంతు అయిందని, అయిన ఇంకా కేటీఆర్ కి బుద్ధి రావడం లేదని విమర్శించారు. శుక్రవారం పటాన్ చెరు నియోజవర్గం పరిధిలోని ఇంద్రేశం, ఇస్నాపూర్, జిన్నారం, గడ్డపోతారం, గుమ్మడిదల మున్సిపాలిటీల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలను ఉద్యేసించి మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన తర్వాత, రాష్ట్ర వ్యాప్తంగా ఆ వెంటనె జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది అని అన్నారు. దాంతో కార్యకర్తలు ఫుల్ జ్యోష్ లో ఉన్నారని సంతోషం వ్యక్తం చేశారు. తనను ముఖ్యమంత్రి ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రిగా బాధ్యతలు అప్పగించిన తర్వాత తాను సర్వేలు చేశానని కాంగ్రెస్ పార్టీకి ఫీడ్ బ్యాక్ బాగానే ఉందని అన్నారు. అయితే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ రాని వారు ఎవరు నిరాశ పడవద్దని సూచించారు. అందరికి ఏదొరకంగా సముచిత స్థానం కల్గిస్తామని అన్నారు. అందరు భాద్యత పని చేసి 5 మున్సిపాలిటీలు గెలుచుకోవాలని పిలుపునిచ్చారు. 6 గ్యారెంటీ లు ప్రల్లోకి తీసుకపోవాలని అన్నారు. గతంలొ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు ఇచ్చామని గుర్తు చేశారు. ఈ రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా 23 వేల కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలు, బ్యాంకు లింకేజీలు చేశామని అన్నారు. మెదక్ పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఇండ్లకు మంచి స్పందన వస్తుందని అన్నారు. ప్రజలు చాల సంతోషంగా ఉన్నారని అన్నారు. చాలా గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు కట్టుకొని గృహప్రవేశం చేశారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ పదేళ్లు ప్రజలను డబల్ బెడ్ రూమ్ ల పేరుతో మోసం చేసిందని విమర్శించారు. ఒక్క రేషన్ కార్డు కూడ బిఅరెస్ హయాంలో ఇవ్వలేదని విమర్శించారు. 5 మున్సిపల్ ఎన్నికల్లో గెలిపిస్తే పటాన్ చెరు లొ కూడ మహిళా పెట్రోలు బంకు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఇస్నాపూర్ మున్సిపల్ కి రూ.15 కోట్లు మంజూరు అయి వచ్చాయని, ఇంద్రేశం కి రూ.15 వచ్చేలా చూస్తానని అన్నారు. అయితే ఈ పనులకు వెంటనె శంకుస్థాపనలు చెయ్యాలని మంత్రి సూచించారు.

**మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు:**

ఈ రోజు మీటింగులో అందరు తమ వైపు ఆసక్తిగా చూస్తూన్నారని తాము ఏమి చెలుతామో అని ఎదురు చూస్తున్నారని నీలం మధు ఆ ఆశపై నీళ్లు చల్లారు. కాట శ్రీనివాస్ గౌడ్ కి నీలం మధుకు ఎలాంటి వార్గాలు లేవని ఉన్నాదల్లా ఒకే ఒక వర్గం కాంగ్రెస్ వర్గం అని అన్నారు. పటాన్ చెరు ప్రాంతంలో అనేకమంది కార్మికులు నివసిస్తున్నారని, కాలనీలలో మౌలిక వసతులు కల్పించాలని మంత్రిని నీలం మధు కోరారు. ప్రజలు 15 నుండి 20వేల వేతనంతొ మనుగడ కొనసాగిస్తున్నట్లుగా చెప్పారు. అయితే వారికి ఇండ్లు కూడ లేవని డబల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలని అన్నారు. అలాగే 60 నుండి 70 గజాల కాలి స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని నీలం మధు మంత్రిని కోరారు. ఇస్నాపూర్ కి ఒక పోలీసు స్టేషన్ అవసరం ఉందని కోరారు. క్రీడా కారుల అవుసరాల దృష్ట్యా 5 మున్సిపల్ లలో మినీ స్టేడియాలు మంజూరు చెయ్యాలని మంత్రిని నీలం మధు కోరారు.

**కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్:**

కొందరు నాయకులు అటు ఇటు కాకుండా ఉంటూ..



ఎటు కాకుండా పోయారని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గురించి ఆసక్తి కర వ్యాఖ్యలు చేశారు కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్. నీలం మధుకు, కాట శ్రీనివాస్ కి ఎలాంటి వర్గాలు లేవని ఆయన అన్నారు. తాము కాంగ్రెస్ వర్గమే తప్ప వేరే వర్గాలు ఏమి లేవని అన్నారు. తమకు లేని బాద ఇతరులకు ఎందుకని బి ఆర్ ఎస్ పార్టీని ఉద్యేసించి మాట్లాడారు. అయితే తమ మధ్య వర్గాల ఉన్నయని చెప్పి కార్యకర్తలను గందరగోళం లోకి నెట్టి తమ పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు. అయితే వారే ఇప్పుడు ఎటు కాకుండా పోయారని హెద్దేవా చేశారు. అన్ని మున్సిపాలిటీల పరిధిలోని కార్యకర్తలకు, మాజి సర్పంచులకు, ఎంపీటీసీ, జడ్పీటీసీ లకు చెప్పమని అందరిని ఒక తాటి పై తెచ్చామని అన్నారు. జండాలు మోసిన ప్రతి కార్యకర్తను వదులు కోకుండా ముందుకు సాగుతామని అన్నారు. బిఅరెస్ వాల్లు ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన మౌనంగానే ఉన్నామని అన్నారు. ఎన్నో త్యాగాలు చేసినం, మౌనంగా ఉన్నాం అది కేవలం పార్టీకోసం అని చెప్పారు. మున్సిపల్ లొ టిక్కెట్ రాని వారు నిరాశ, చెందవద్దని అన్నారు. అందరికి అవకాశాలు వస్తాయని ఎదో ఒక రకంగా అందరికి సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. మనం 5 మున్సిపాలిటీ గెలిస్తే మనం అనుకున్నది సాధ్యం అవుతుందని అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కన్నతల్లి వంటిదని ప్రతి కార్యకర్త ను కడుపులో పెట్టి చూసుకుంటుందని అన్నారు. టిక్కెట్ వచ్చిన రాకున్నా అందరు పార్టీ గెలుపుకోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. వర్గాల పేరుతో మనం చీలి పోతే ఇతర పార్టీలకు అవకాశం వస్తుందని అలాంటి వాటికి తావు ఇవ్వకుండా అందరం కలిసి కట్టుగా పనిచేయాలని అన్నారు. అయితే ఈ సమావేశానికి పటాన్ చెరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుధాకర్ గౌడ్ సభకు అధ్యక్షత వహించారు. ఇంకా ఈ సమావేశంలో టి పి సి సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాలి అనిల్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి శశికళ యాదవ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, స్థానిక ప్రజా ప్రతినిధులు, పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో కనుమరుగైన ‘పరాక్రమ దివాస్‘

**- కనీసం నివాళులు అర్పించని ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు.**

**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** నేతాజీ జయంతి జరుపుకోకపోవడం అనేది సాధారణంగా జరగని విషయం, ఎందుకంటే ఆయన దేశభక్తి, పోరానేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మించిన రోజున అతని వారసత్వం ప్రతి సంవత్సరం ‘పరాక్రమ్ దివస్‘ గా జరుపుకుంటారు. బోధనలు మరియు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉల్లేఖనాలు సంబంధితంగా ఉన్నాయి మరియు భారతీయులకే కాకుండా ప్రపంచవ్యాప్తంగా అణచివేత మరియు అన్యాయంపై పోరాడుతున్న ప్రజలకు స్ఫూర్తినిస్తాయి. కానీ అలాంటి మహోన్నత వ్యక్తి జ్ఞాపకాలు నేడు ప్రజల్లో కనుమార్గౌతున్నట్లు స్పష్టంగా కనిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే...మహాదేవపూర్ మండలంలోని ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, కనీసం ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు కుడా స్వాతంత్ర సమరయోధుడి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించలేదు, ఆనాటి స్వాతంత్ర సమరయోధుడి సేవలు దేశవ్యాప్తంగా ఆదర్శంగా పరిగణించబడుతుంది. కానీ అలాంటి మహోన్నత వ్యక్తి జ్ఞాపకాలు నేడు మహాదేవుపూర్ మండలంలో కనుమరుగయ్యాయి. ఏది ఏమైనా ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపకుడు నేతాజీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం.

# అనంతారం ప్రీమియర్ లీగ్ 2 ప్రారంభించిన యూత్ ఐకాన్ ఇలియాస్ మొహమ్మద్

**భువనగిరి, జనవరి 23(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం అనంతారం గ్రామంలొ అనంతారం ప్రీమియర్ లీగ్ 2 కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యూత్ ఐకాన్ ఇలియాస్ మహమ్మద్ హాజరై టోర్నమెంట్ను ప్రారంభించారు. ముందుగా వారి సొంత నిధులతో గ్రామంలోని యువ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు 150 టీ-షర్టులను, ఈ సందర్భంగా ఇలియాస్ మొహమ్మద్ మాట్లాడుతూ, “క్రీడలు మానసిక ఉత్తేజాన్ని, శారీరక దృఢత్వాన్ని ఇస్తాయి. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం మన బాధ్యత. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఎల్లప్పుడూ నా వంతు సహాయ సహకారాలు అందిస్తాను“ అని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాగమణి రాజలింగం, సీఐ చంద్రబాబు, ఎస్సై అనిల్ కుమార్ మాట్లాడుతూ ఇలియాస్ చేపడుతున్న సామాజిక సేవలను హృదయపూర్వకంగా అభినందించారు. యువతలో క్రీడా ఆసక్తిని పెంచడం ద్వారా సమాజంలో మానసిక ఉల్లాసం, ఆరోగ్యవంతమైన జీవనశైలి పెరుగుతుందని, ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులోనూ కొనసాగించాలని సూచించారు. సమాజంలో నిరంతరం సేవా కార్యక్రమాలు చేపడుతూ, యువతకు ఆదర్శంగా నిలుస్తున్న ఇలియాస్ మహమ్మద్ ఇటీవల కాలంలో విద్య, ఆరోగ్యం, క్రీడల రంగాల్లో అనేక సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచారు. ఈ చొరవలు గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తిని మరింత పెంచుతాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.



# బాలికల గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

- జనవరి 25 వరకు దరఖాస్తుకు గడువు
- ఫిబ్రవరి 22న ప్రవేశపరీక్ష
- చౌటుప్పల్ గురుకుల బాలికల పాఠశాల,కళాశాల ప్రిన్సిపాల్ టి.విజిత






**చౌటుప్పల్.జనవరి23. క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలల్లో ఐదవ తరగతిలలో ప్రవేశాలకు అర్హత గల విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చౌటుప్పల్ పట్టణ కేంద్రం బంగారుగడ్డ కాలనీలోని తెలంగాణ గురుకుల బాలికలపాఠశాల,కళాశాల ప్రిన్సిపాల్ టి.విజిత పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 2026-27 విద్య సంవత్సరానికి తెలంగాణ జనరల్ గురుకులాల్లో ఐదవ తరగతిలో ఆంగ్ల మాధ్యమంలో విద్యను అభ్యసించేందుకు ఆసక్తి గల విద్యార్థులు ఆన్లైన్ లేదా మీసేవా ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరుతూ శుక్రవారం పత్రికకు ఇచ్చిన ప్రకటనలో కోరారు.ఈనెల 25 లోగా సంబంధిత ఆన్లైన్, లేదా మీసేవ కేంద్రాలలో హెచ్ టిటిపిఎస్://టీజీసి ఈటి.సిజిజి/జీవొ.ఇన్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని సూచించారు.దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు వచ్చేనెల ఫిబ్రవరి 22న ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు అప్లై చేసుకొనుటకు విద్యార్థి ఫోటోతో పాటు కుల,ఆదాయ,ఆధార్ కార్డు,బర్త్ సర్టిఫికెట్,స్టడీ కండక్ట్ సర్టిఫికెట్లు కావాల్సి ఉంటుందని తెలిపారు.ప్రభుత్వ గురుకులాల్లో విద్యార్థులను చదివించి వారిని మంచి విద్యావంతులుగా తీర్చిదిద్దటంలో తోడ్పాటు అందించాలని తల్లిదండ్రులను కోరారు.

# టా.ప్రా హుజూరాబాద్ యూనిట్ ఆధ్వర్యంలో డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



- టా.ప్రా కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్

**హుజూరాబాద్, జనవరి 23(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టా.ప్రా) హుజూరాబాద్ యూనిట్ ఆధ్వర్యంలో డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం హుజూరాబాద్ పట్టణంలోని స్థానిక ఏటీవో కార్యాలయ ఆవరణలో జరిగింది. ఈ కార్యక్రమానికి హుజూరాబాద్ టా.ప్రా శాఖ అధ్యక్షుడు భారత ప్రభాకర్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఏటీవో తోట సోనియా, ఎస్టీఓ పత్యం శివరామకృష్ణ టా.ప్రా డైరీ, క్యాలెండర్ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న టా.ప్రా కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణకు చొరవ చూపిన హుజూరాబాద్ యూనిట్ను అభినందించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ధర్నాలు, నిరసనలు, రిలే నిరాహార దీక్షల రూపంలో టా.ప్రా నిరంతర పోరాటం సాగిస్తోందని తెలిపారు. మార్చి 2024 నుంచి పదవీ విరమణ పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేస్తోందని విమర్శించారు. పెన్షనర్లకు వెంటనే రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర టా.ప్రా ఆదేశాల మేరకు పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టా.ప్రా హుజూరాబాద్ యూనిట్ ప్రధాన కార్యదర్శి చీకట్ల సమ్మయ్య, కోశాధికారి మండల వీరస్వామి, ఉపాధ్యక్షులు తాటిపాముల కనుకయ్య, గౌరిశెట్టి సాంబయ్య, బొంగోని వెంకటయ్య, బీసీ జేఏసీ నాయకులు సందేల వెంకన్న, ఇప్పకాయల సాగర్, పల్లె సతీష్ గౌడ్, మహమ్మద్ ఖలీల్ హుస్సేన్, సురేష్, టా.ప్రా బాధ్యులు దొంత హరికిషన్, చొల్లేటి మల్లారెడ్డి, పెద్దపేట రమేష్, గూడూరి స్వామిరెడ్డి, గాజుల బుచ్చిరాజం, తౌటం సంపత్ కుమార్, పి. సత్యనారాయణ, చాడ సమ్మిరెడ్డి, కే. రాజిరెడ్డి,

# కాళేశ్వరంలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

- సామూహిక అక్షరాభ్యాసం, చిన్నారులకు పలక బలపముల పంపిణీ

**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలోని శ్రీ ముక్తేశ్వర స్వామి దేవాలయంలో వసంత పంచమి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వసంతకాలం ఆరంభాన్ని పురస్కరించుకొని భక్తులు ఉదయాన్నే గోదావరి, ప్రాణహిత నదుల సంగమ ప్రదేశంలో స్నానమాచరించి ఉదయం 10 గంటల నుండి అమ్మవారికి విశేష పూజలు మరియు నివేదనలు చేసి జ్ఞానం, సంగీతం, కళలకు దేవత అయిన సరస్వతి దేవిని ప్రసన్నం చేసుకోవడానికి ప్రత్యేక భజనలు, స్తోత్ర పఠనాలు చేశారు. శ్రీ మహా సరస్వతి అమ్మవారి ఆలయంలో సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించి చిన్నారులకు పలక బలపములు పంపిణీ చేశారు. మరియు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ మహేష్ మరియు కాళేశ్వరం



గ్రామస్తులు భక్తులు ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.



# పిల్లలను పరీక్షలకు సంసిద్ధం చేయాలి

- కళాశాల ప్రిన్సిపాల్ మాతేశ్వరి

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 23(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులను కళాశాలకు సక్రమంగా తల్లిదండ్రులు పంపించాలని ఇంటివద్ద వారి పిల్లలను పరీక్షలకు సంసిద్ధం చేయాలని పరీక్షలు సమీపిస్తున్నందున వారి పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తల్లిదండ్రులను కోరారు. తల్లిదండ్రులు ప్రిన్సిపల్, అధ్యాపకుల సలహాలు సూచనలను పాటిస్తూ విద్యార్థులను పరీక్షలకు సంసిద్ధం చేస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వారి వారి రంగాల్లో విజయం సాధించిన వారి తల్లిదండ్రులను కళాశాల ప్రిన్సిపల్ మాతేశ్వరి, లైబ్రేరియన్ మంగ్యానాయక్, కళాశాల ఉపన్యాసకులు ఇతర సిబ్బంది కలిసి సన్మానించడం జరిగింది.

## ప్రజాసేవే లక్ష్యంగా ముందడుగు
## కాంగ్రెస్‌లో చేరిన డాక్టర్ సూరంజన్



**కరీంనగర్ జనవరి 23(క్రైమ్ మిర్రర్):** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో నిరుపేదల వరంగా గుర్తింపు పొందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ సూరంజన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ చేరిక రాజకీయంగా, సామాజికంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఎన్నో సంవత్సరాలుగా పేదలకు ఉచితంగా వైద్యం అందిస్తూ, వందలాది కుటుంబాలకు ఆశగా నిలిచిన ఆయన ప్రజాసేవను మరింత విస్తృతంగా కొనసాగించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాహిత సంక్షేమ పథకాలు, ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల జీవితాల్లో వస్తున్న మార్పులు తనను ఆకట్టుకున్నాయని డాక్టర్ సూరంజన్ పేర్కొన్నారు. అలాగే హుజూరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న సంక్షేమ ఫలితాలు పార్టీ వైపు ఆకర్షించాయని అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,"కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు నిజమైన న్యాయం జరుగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం, ఒడితల ప్రణవ్ చేపడుతున్న ప్రజాసేవా కార్యక్రమాలు నాకు ప్రేరణగా నిలిచాయి. ప్రణవ్ ఆధ్వర్యంలో జమ్మికుంట ప్రజలకు సేవ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను" అని తెలిపారు. ఇప్పటివరకు వైద్యుడిగా చేసిన సేవను ఇకపై ప్రజాప్రతినిధిగా మరింత బలంగా కొనసాగించడమే తన లక్ష్యమని డాక్టర్ సూరంజన్ స్పష్టం చేశారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో పేదల సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల మెరుగుదలతో పాటు ఆరోగ్యం, పరిశుభ్రత, విద్య రంగాల్లో అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు.సేవాభావంతో ముందుకు వచ్చిన డాక్టర్ సూరంజన్ కాంగ్రెస్ పార్టీలో చేరడం ద్వారా జమ్మికుంట ప్రజలకు మరింత బలమైన గొంతు లభిస్తుందని, ఇది ప్రజల్లో సానుకూల సందేశాన్ని ఇస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# ముగిసిన సర్పంచ్ శిక్షణ కార్యక్రమం

## శిక్షణ ధ్రువీకరణ పత్రంతో గుజ్జుల లావణ్య శంకర్..



**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** గ్రామ పాలనలో పారదర్శకత, సమర్థతను మరింత పెంచటంపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి పెట్టింది. అందులో భాగంగా ఇటీవలఎన్నికైన సర్పంచ్‌లకు సమగ్ర శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. అందుకోసం పంచాయతీరాజ్‌శాఖ ఆధ్వర్యంలో జరిగిన శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఇదే క్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రభుత్వం నిర్వహించిన సర్పంచ్ శిక్షణ కార్యక్రమంలో మహాదేవపూర్ మండలం అంబట్ పల్లి గ్రామ సర్పంచ్ గుజ్జుల లావణ్య శంకర్ పాల్గొనడం జరిగింది. ఐదు రోజులపాటు జరిగిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని శుక్రవారం శిక్షణ ముగియడంతో పంచాయతీరాజ్ అధికారులు అంబట్ పల్లి సర్పంచ్ గుజ్జుల లావణ్య శంకర్ కి శిక్షణ ధ్రువీకరణ పత్రం అందచేయడం జరిగింది.

# పాఠశాల అభివృద్ధికి వైద్యుల తోడ్పాటు

**రామకృష్ణాపూర్, జనవరి 23 (క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల మౌలిక సౌకర్యాల కల్పనకు ఆర్థిక సహకారాలు అందించేందుకు తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామని మంచిర్యాల స్వరూప హాస్పిటల్ వైద్యులు డా. స్వరూప, డా. శరత్ బాబు దంపతులు పేర్కొన్నారు.క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ప్రాథమిక మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం శుక్రవారం సౌండ్ సిస్టమ్‌ను వారు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థి దశలోనే స్పష్టమైన లక్ష్యాన్ని ఎంచుకుంటే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని విద్యార్థులకు సూచించారు. సాంస్కృతిక నృత్యాలు, ఇతర కార్యక్రమాలు నేర్చుకునేందుకు ఈ స్పీకర్ సిస్టమ్ ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ వైద్య వనజ మాట్లాడుతూ, విద్యార్థుల అవసరాలను గుర్తించి పాఠశాలకు సహకరించిన వైద్య దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఆమె కోరారు. అలాగే హైదరాబాద్‌లో నివసిస్తున్న ఉష అనే విద్యార్థి ద్వారా పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లను అందజేశామని తెలిపారు.పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలను అభినందించిన డా. స్వరూప, డా. శరత్ బాబు దంపతులను హెడ్ మాస్టర్ వనజను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సరళ, మల్లీశ్వరి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# నిబంధనలు ను పాటించండి ప్రాణాల ను రక్షించుకోండి....

**మాదాపూర్ వార్త మిర్రర్ :** మాదాపూర్ లో నీ అయ్యప్ప సొసైటీలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు 'అరైవ్ అలైవ్' కార్యక్రమం ను శుక్రవారం నాడు నిర్వహించారు. మాదాపూర్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ ఏ.శ్రీధర్ కుమార్, ఆర్.ఐ.శ్రీకాంత్, ఎస్.ఐ.టి.వి.రావు బలరామ్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రోడ్డు నిబంధనల ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వంటి నిర్లక్ష్యపు చర్యల వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని, దీనివల్ల అనేక కుటుంబాలు వీధిన పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం అనేది కేవలం చట్టం కోసం కాదని, అది వాహనదారుల ప్రాణ రక్షణ కోసమని స్పష్టం చేశారు. ప్రతి



ఒక్కరూ బాధ్యతగా ట్రాఫిక్ నియమాలు పాటిస్తేనే ప్రమాదాలను అరికట్టవచ్చని, వాహనదారులు సురక్షితంగా ఇంటికి చేరినప్పుడే వారి కుటుంబాల్లో సంతోషం ఉంటుందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# అంగన్వాడీ కేంద్రాలలో అన్నప్రాసన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ కన్నం వైష్ణవి

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి:**స్థానిక 46 డివిజన్ పరిధిలోని జూబ్లీపురలోని అంగన్ వాడి కేంద్రాలలో ఈరోజు సామూహిక అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్నకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌరవ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు గారి సహకారంతో ఖమ్మం నియోజకవర్గం లో అభివృద్ధి, ప్రజా సంక్షేమం విజయవంతంగా కొనసాగుతుందని తెలిపారు. అంగన్వాడి కేంద్రం ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం ప్రభుత్వం అందిస్తుందని పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు అంగన్వాడి సిబ్బంది సహకరిస్తున్నారని వారి సేవలను కొనియాడారు. చిన్నపిల్లలకు క్రమం తప్పకుండా టీకాలు వేయించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు సంస్కారం మరియు ఆహారపు అలవాట్లు మిగతా పోషణ సంబంధిత విషయాలు నేర్పబడతాయి. కావున పిల్లలని అంగన్వాడి కేంద్రాలకు పంపడం ద్వారా వారి భవిష్యత్తు కు బంగారు బాటలు వేసినట్లు అవుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఈరోజు



విశేషంగా వసంత పంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం చేపట్టి పిల్లలకు పలకలు పుస్తకాలు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సంధ్య, హెల్పర్ జయలక్ష్మి స్థానిక మహిళలు సంగీత, మేకల సంధ్యా, జానమ్మ, శిరీష , మమత, కవిత, ఉమా, నవ్య, సరిత, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** భారత స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకలను చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డులో యువశక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి అధ్యక్షులు ఐలపురం నరేష్ పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు.భారత స్వాతంత్రం కోసం పోరాటం చేసిన మహనీయుడు నేతాజీ చంద్రబోస్ అని సాయిధ పోరాటం ద్వారానే ఆంగ్లేయులతో జరిగే పోరాటంలో విజయం సాధించవచ్చు అని నమ్మిన గొప్ప సిద్ధాంతపర వ్యక్తి అని ఆయన ఆశయ సాధనకోసం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధ్యక్షులు గుండ్లపల్లి వెంకన్న, ప్రధాన కార్యదర్శి మద్ది మధు, ఉపాధ్యక్షులు ఎస్కే ఇబ్రహీం, కార్యదర్శి చింతపల్లి ప్రవీణ్, కార్యవర్గ సభ్యులు సిలివేరు పరమేష్, నిమ్మనగోటి శ్రీనివాస్,గూడ అఖిల్, సిలివేరు రిశ్వంత్,కమ్మంపాటి సతీష్, ఏరుకొండ వెంకటేష్,దేశెట్ల శ్రీకాంత్, యదాసు రాము,నరముల సాయి, తదితరులు పాల్గొన్నారు.



# స్వాతంత్రం కోసం పోరాటం చేసి వీరుడు సుభాష్ చంద్రబోస్

## సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాటం వెంకటేశం



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో గ్రంథాలయం వద్ద సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని పూలమాలవేసిన చిట్యాల సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాటం వెంకటేశం మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడ గడ లాడించిన తనదైన శైలిలో ఆజాద్ హింద్ ఫౌజు స్థాపించి స్వాతంత్రం కోసం పోరాటం చేసి వీరుడు నేటి యువతరానికి ఆదర్శనీయుడు సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు మరియు ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెడ్మాస్టర్ తాటి చంద్రమౌళి సార్ వార్డు సభ్యులు మర్రి హరీష్ రెడ్డి కురు యాదయ్య నీలకంఠం లింగస్వామినూతి వెంకటేశం ఆవుల జానయ్య గుండెబోయిన నరసింహ గంట్ల పుల్లారెడ్డి పాల్గొన్నారు



# లిటిల్ బర్డ్స్ పాఠశాలలో అక్షరాభ్యాస కార్యక్రమం

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని లిటిల్ బర్డ్స్ పాఠశాలలో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు విద్యారంభం చేయిస్తూ సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తల్లిదండ్రులు తమ పిల్లలతో కలిసి కార్యక్రమంలో పాల్గొని విద్యాభ్యాసానికి తొలి అడుగు వేశారు. కార్యక్రమంలో నూతనకల్ సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ మాట్లాడుతూ విద్య అనేది మనిషి జీవితానికి మార్గదర్శకమని, చిన్ననాటి నుంచే మంచి విద్య అలవర్చుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. చిన్నారుల విద్యాభివృద్ధికి ప్రాథమిక విద్య కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ది లిటిల్ లిటిల్ బర్డ్ స్కూల్ ప్రిన్సిపాల్ గోరుగంటి శృతి రావు ఎర్రపహాడ్ సర్పంచ్ గాడిదల లింగరాజు యాదవ్ ,మిర్యాల సర్పంచి అనంతుల శ్రీనివాస్ గౌడ్, దిర్శనపల్లి గ్రామ సర్పంచ్ పాండవుల లింగయ్య ,కాప రవి, బండపల్లి సురేందర్ మొరిగాల మహేష్ లింగాల యాక స్వామి పాఠశాల యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భాగ్యరథి డిగ్రీ కళాశాలలో "డిసిప్లిన్, డిసిషన్, డ్రగ్‌ఫ్రీ ఫ్యూచర్" అంశంపై అవగాహన సదస్సు

- అసాంఘిక కార్యకలాపాలను ఎదుర్కొనే బాధ్యత యువతపై ఉంది
- యూనివర్సిటీ లెవెల్ & గెస్ట్ ఫాకల్టీ ప్రసన్న లక్ష్మీ

**కుత్బుల్లాపూర్, జనవరి 23 (క్రైమ్ మిర్రర్) :** భాగ్యరథి డిగ్రీ కళాశాలలో "డిసిప్లిన్, డిసిషన్, డ్రగ్‌ఫ్రీ ఫ్యూచర్" అంశంపై అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా యూనివర్సిటీ లెవెల్ & గెస్ట్ ఫాకల్టీగా పని చేస్తున్న ప్రసన్న లక్ష్మీ పాల్గొని విద్యార్థులకు విలువైన సందేశాలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో పెరుగుతున్న దుర్వ్యసన సంస్కృతి, అసాంఘిక కార్యకలాపాలను ఎదుర్కొనే బాధ్యత యువతపై ఉందని స్పష్టం చేశారు. మన దేశానికి ఉన్న అత్యంత శక్తివంతమైన ఆయుధం నేటి యువతేనని, వారు సరైన మార్గంలో నడిస్తే దేశ భవిష్యత్తు సురక్షితంగా ఉంటుందని అన్నారు. శాంతితో పాటు క్రమశిక్షణను అలవాటు చేసుకోవడం ద్వారానే ప్రతి వ్యక్తి ఉన్నత స్థాయికి చేరుకోగలడని, అదే విజయానికి తొలి మెట్టు అని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ రాజ్, కళాశాల డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# స్వతంత్ర పోరాటంలో సుభాష్ చంద్రబోస్ పాత్ర ఎనలేనిది...

- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు...

**కూకట్ పల్లి, జనవరి 23 (క్రైమ్ మిర్రర్) :** కాంగ్రెస్ పార్టీలో సైతం మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ కంటే గొప్ప పేరు ఉండడంతో పాటు జననం తప్ప మరణం తేదీ తెలియని గొప్ప నాయకుడు ఎవరైనా ఉన్నారు అంటే అది సుభాష్ చంద్రబోస్ అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. ఛత్రపతి శివాజీ ధర్మ రక్షణ సేన వ్యవస్థాపకుడు కర్ర వేణు గోపాల్ ఆధ్వర్యంలో కూకట్ పల్లి కేపి.హెచ్.బి కాలనీ రోడ్డు నెంబర్ 1 వద్ద ఏర్పాటు చేసిన సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని ఆయన ప్రారంభించి జయంతి సందర్భంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో ఆజాద్ హింద్ ఫౌజ్ అని ఏర్పాటు చేసి దేశాన్ని ఒక్కతాటిపైకి తీసుకొని వచ్చి బ్రిటీషర్లపై పోరు చేసేలా చర్యలు చేపట్టారని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ తీసుకున్న వికసిత భారత్ నిర్ణయాన్ని సుభాష్ చంద్రబోస్ ఆలోచనల నుంచి స్వీకరించడం జరిగిందని అన్నారు. దేశంలోని యువతకు రానున్న నూతన తరానికి ఆయన స్ఫూర్తి ఎంతో మేలు చేస్తుందని ఆ విధంగానే యువత కూడా ఆలోచనలతో అడుగులు వేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు, నియోజకవర్గ ఇన్చార్జ్ మాధవరం కాంతారావు, జనసేన నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్, బిజెపి నేతలు నరేష్, స్రవంతి, ప్రియతమ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, యంజల పద్మయ్య, కుమార్ యాదవ్, వినోద్ కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు



# హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మొదటి మహిళా మేయర్ కుదుముని దేవి

- కుష్టు వ్యాధిగ్రస్తులను అక్కున చేర్చుకున్న మహోన్నతమైన వ్యక్తిత్వం రాణి కుదుముని దేవి
- అన్ని వర్గాల వారికి అతి తక్కువ ధరలో వైద్యాన్ని అందించింది
- రాందేవ్ రావు హాస్పిటల్ ఎండి డాక్టర్ కమలాకర్





**కూకట్ పల్లి, జనవరి 23 (క్రైమ్ మిర్రర్) :** 1960 దశబ్దం లో హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కి మొదటి మహిళ మేయర్, విద్యావేత్త, సంఘ సంస్కర్త, నిస్వార్థ రాజకీయవేత్త, బహుముఖ ప్రజ్ఞాశాలి, అట్టడిగిన వర్గాలకి, కుష్టు వ్యాధిగ్రస్తుల ఆశా దీపం, వారిని అక్కున చేర్చుకుని ఆశ్రయం కల్పించిన అపర ధన్వంత్రి, సమాజం లో వెలివేయబడిన కుష్టు వ్యాధి గ్రాస్తులకు శివనంద రెహబిలిటేషన్ హోమ్ స్థాపించిన, సమాజశ్రీ లోని అన్నివర్గాలవారికి అతి తక్కువ ధరలలో వైద్యాన్ని అందిస్తున్న రాందేవ్ రావు హాస్పిటల్ వ్యవస్థాపకురాలు, వడ్డేపల్లి సంస్థానానికి చెందిన ఆడపడుచు, వనపర్తి సంస్థానానికి చెందిన కోడలు రాణి కుముదిని దేవి జన్మదినన్ని పురస్కరించుకొని శివనంద రెహబిలిటేషన్ హోమ్, రాందేవ్రావు హాస్పిటల్ కుముదిని దేవి స్కూల్ అండ్ కాలేజ్ అఫ్ నర్సింగ్ లో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. మొదటగా రాందేవ్రావు హాస్పిటల్ లో రాణి కుముదిని దేవి చిత్ర పటానికి రాందేవ్ రావు హాస్పిటల్ ఎండి డాక్టర్ కమలాకర్ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసారు. ఈ కార్యక్రమం లో డాక్టర్స్, నర్సెస్, అడ్మినిస్ట్రేషన్, ఇతర ఆసుపత్రి సిబ్బంది పాల్గొని కుముదిని దేవి చేసిన కార్యక్రమాలు కొనియాడారు. శివనంద రెహబిలిటేషన్ హోమ్ లో కుముదిని దేవి విగ్రహానికి రంతిదేవ్ రావు, మీరా రావు, విక్రందేవ్ రావు, జ్యోతి రావు, విజయలక్ష్మి, పృథ్వీ రెడ్డి, భారతి రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, అపర్ణ రావు, ప్రశాంత్ రెడ్డి, శివానంద రిహబిలిటేషన్ హోమ్ సీఈఓ డాక్టర్ అనంత్ రెడ్డి, పూల మాలతో విగ్రహాన్ని అలంకరించారు. జస్టిస్ జగన్నాద్ రెడ్డి సతీమణి పరిమళ జగన్మోహన్ రెడ్డి పేరు మీద ఉచిత శివనంద ఫిజియో రిహబ్ సెంటర్ ప్రదీప్ చౌదరి ప్రారంభించారు. పరిమళ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటాన్ని జయరాం పింగళి, ఊర్మిళ పింగళి, గౌతమ్ పింగళి, సురేఖ పింగళి, విద్యాసాగర్ రావు, దీపిక ఆవిష్కరించారు. అనంతరం రాణి కుముదిని దేవి స్కూల్ అండ్ కాలేజ్ అఫ్ నర్సింగ్ లో కొత్తగా ప్రవేశించిన బీఎస్సీ, జి ఎన్ ఎం విద్యార్థిని విద్యార్థులకు లాంప్ లైటింగ్ సెరెమోని ప్రారంభించారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ ప్రతిజ్ఞ ను మేరీ దేవిడ్, కాలేజీ ప్రిన్సిపాల్ అర్చన విద్యార్థులచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో రాందేవ్ రావు హాస్పిటల్ సీఈవో యోబు, ఇతర హాస్పిటల్, కాలేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వాతంత్ర పోరాటంలో సాయుధ దళం స్థాపించి బ్రిటిష్ సైనికులను తరిమికొట్టిన ధైర్యశాలి సుభాష్ చంద్రబోస్

**కూకట్ పల్లి, జనవరి 23 (క్రైమ్ మిర్రర్) :** భారతమాతను ఆంగ్లేయుల చేర నుండి విడిపించేందుకు జీవితాంతం పోరాడిన మహావీరుడు సుభాష్ చంద్రబోస్ అని శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు అన్నారు. సుభాష్ చంద్ర బోస్ జయంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ లోని సుభాష్ చంద్ర బోస్ నగర్ వద్ద ఉన్న సుభాష్ చంద్ర బోస్ విగ్రనికి శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అనిల్ రెడ్డి, సంతోష్ రావు, రాములు గౌడ్, నాగభూషణం, రమేష్ రావు, శంకర్ గౌడ్, జగదీష్, ఖాజా, చంద్ర శేఖర్, వెంకటేష్, రాజు, అక్బర్, శ్రీనివాస్, ఆదర్శ్, రాముడు, బాబులాల్, భాకర్, నవీన్, రామస్వామి, వెంకటయ్య, గణపతి, డివిజన్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## టి యు డబ్ల్యూ జే (హెచ్-143) నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకరణ మహోత్సవశీ

**ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి**

**కుత్బుల్లాపూర్, జనవరి 23 (క్రైమ్ మిర్రర్) :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని టి యు డబ్ల్యూ జే (హెచ్-143) యూనియన్ నూతన కమిటీ ఎన్నికైన సందర్భంగా, శుక్రవారం నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకరణ మహోత్సవ కార్యక్రమం సూరారం లోని తులిప్స్ హోటల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారి ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి నూతనంగా ఎన్నికైన గౌరవ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, అధ్యక్షులు ఎమ్. సుగ్రీవుడు , ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, కోశాధికారి ఎర్రోళ్ల బాబు, కమిటీ సభ్యులను అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వృత్తిపరమైన సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని, అలాగే యూనియన్ భవిష్యత్ కార్యాచరణ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జె (హెచ్ - 143) యూనియన్ నాయకులు, జర్నలిస్టులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వాతంత్ర పోరాటంలో సుభాష్ చంద్రబోస్ చేసిన త్యాగం మరువలేనిది

**సుభాష్ చంద్రబోస్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవంలో పాల్గొన్న ముమ్మారెడ్డి ప్రేమ కుమార్**

**కూకట్ పల్లి, జనవరి 23 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలాజీ నగర్ డివిజన్ పరిధిలోగల కేపీహెచ్‌బీ కాలనీ రోడ్ నెంబర్ 1లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహ ఆవిష్కారణ మహోత్సవ కార్యక్రమమునకు ఛత్రపతి ధర్మ రక్షణ సేన వ్యవస్థాపక అధ్యక్షులు కర్ర వేణు గోపాల్ ఆహ్వానం మేరకు కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశభక్తి, స్వాతంత్ర్య పోరాటంలో ఆయన చేసిన త్యాగం, నాయకత్వం భారతదేశానికి ఎప్పటికీ స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర సెక్రటరీ జై శ్రీ, మూసాపేట కార్పొరేటర్ మహేంధర్, జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్ , పోలేబోయిన శ్రీనివాస్, గోపి, అనిత గాలి తదితరులు పాల్గొన్నారు.



# రైతుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం ..

**చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య..**

**రాయితీ వ్యవసాయ పరికరాలు,కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే.**

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** వ్యవసాయంలో టెక్నాలజీని వినియోగించుకుంటూ యంత్రాలతో సాగు చేయడం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శుక్రవారం నవాబ్ పేట్ మండలం కేంద్రంలోని రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి జ్యోతి ఆధ్వర్యంలో వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా రాయితీ పై వ్యవసాయ పరికరాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాలే యాదయ్య ముఖ్య అతిథిగా హాజరై రైతులకు సబ్సిడీ యంత్ర పరికరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టేవాడు రైతు అని,వ్యవసాయ రంగంలో ప్రస్తుతం టెక్నాలజీకి సంబంధించిన యంత్రాలను ఉపయోగించి రైతులు వ్యవసాయం చేయడం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వం తరఫున సబ్సిడీలో వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా అర్హులైన రైతులకు సబ్సిడీ వ్యవసాయ యంత్ర పరికరాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రైతుల అభ్యున్నతికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. గతంలో కూడా రైతులకు వ్యవసాయ పనిముట్లను అందించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కూడా వ్యవసాయ రంగంలో రైతులు తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిచే విధంగా కృషి చేయాలని తెలిపారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో తహసీల్దార్



బుచ్చయ్య ఆధ్వర్యంలో కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ 36 చెక్కులను లబ్ధిదారులకు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పంపిణీ చేశారు. అదేవిధంగా ఎంపీడీవో అనురాధ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు ప్రజాస్వామ్యానికి మూలస్థంభం ఓటని భారత దేశ పౌరులుగా, ఓటరుగా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సిన ఆవశ్యకత ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రాథోడ్ గీతసింగ్,గుడ్డిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుగారి వెంకట్ రెడ్డి,సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు బాల్వంత్ రెడ్డి,డిప్యూటీ తహసీల్దార్ నవీన్ రెడ్డి,ఎంపీవో విజయ్ కుమార్,సూపరి డేంట్ అంజయ్ కుమార్, సర్పంచులు నర్సింహా రెడ్డి, శ్రీధర్, శ్రీనివాస్ రెడ్డి, దుర్గయ్య, జగన్ రెడ్డి, శ్రీనివాస్, సాయన్న, డైరెక్టర్స్ నర్సింహా రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ఖదీర్, మాజీ పిఏసీఎస్ చైర్మన్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు మల్లారెడ్డి, నాగిరెడ్డి, పరమేష్ చారి, ప్రకాష్, ఏక్బాల్, మాణిక్యం, రమేష్, రాములు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ విగ్రహా ఏర్పాటుకు భూమి పూజ

**శేరిగూడెం గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో**

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 23(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల శేరిగూడెం గ్రామంలో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించిన శేరిగూడెం గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాలెం వీరేష్, రాచకొండ రాములు, కడ్తాల కృష్ణ,కడ్తాల భిక్షమయ్య,రాచకొండ గిరిబాబు,కడ్తాల శంకరయ్య కడ్తాల కిషన్, కడ్తాల నర్సింహ, రాచకొండ వెంకటేష్, కడ్తాల వెంకటేష్,కడ్తాల రవికృష్ణ కడ్తాల అశోక్,రాచకొండ వెంకటేష్,రాచకొండ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# యువత సుభాష్ చంద్రబోస్ ని స్ఫూర్తిగా తీసుకోవాలి

**బిజెపి యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్**

**కూకట్ పల్లి, జనవరి 23 (క్రైమ్ మిర్రర్) :** యువత సుభాష్ చంద్రబోస్ ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు నడవాలని బిజెపి యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ అన్నారు. సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి (పరాక్రమ దివస్) పురస్కరించుకొని ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ, సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీలో ఉన్న చంద్రబోస్ విగ్రహానికి బిజెపి యువమోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ స్థానిక నాయకులతో కలిసి పూలమాల వేసి చంద్రబోస్ ను నేటి యువత ఆదర్శంగా తీసుకొని పోరాటపటిమను అలవర్చుకోవాలని ఆయన



ఆశయాన్ని కొనసాగించాలని నినాదం ఇచ్చారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ యువతలో అగ్ని జ్వాలలను రగిలించి భారత స్వాతంత్ర పోరాటంలో ఆజాద్ హిందూ ఫౌజ్ అనే సాయుధ దళాన్ని స్థాపించి బ్రిటిష్ సైన్యాన్ని తిప్పి కొట్టిన ధైర్యశాలి చంద్రబోస్ అన్నారు. భారతమాతను ఆంగ్లేయుల చెరసాలల నుండి విముక్తి చేయడం కోసం గొప్ప పోరాటాన్ని సాగించిన వీరుడు సుభాష్ చంద్రబోస్ అన్నారు. జననం తప్ప మరణం లేని మహోన్నత వ్యక్తి సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. అందుకే యువత ఇలాంటి చంద్ర బోస్ లాంటి గొప్ప వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకొని చెడు దారిన వెళ్లకుండా మంచి మార్గంలో ప్రయాణించి ఉన్నత స్థాయిలో ఉండడానికి ప్రయత్నం చేయాలని, దేశం పట్ల, ధర్మం పట్ల గౌరవాన్ని పెంచుకొని దేశ హితం కోసం పనిచేస్తూ ప్రజలకు సేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు నరేందర్ రెడ్డి, రామరాజు, నాయకులు నర్సింగ్ యాదవ్, నరసింహ చారి, విష్ణు, సురేష్, ఆంజనేయులు, శ్రీను, నాగార్జున యాదవ్, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వినాయక్ నగర్ కాలనీలో 10 సంవత్సరాల నుండి ఉన్న ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం

- జి హెచ్ ఎం సి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి
- మంగళహారతులతో మహిళలు కార్పొరేటర్ కు స్వాగతం పలికారు

**ఎల్బీనగర్ జనవరి 23, (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతంలోని వినాయక నగర్ కాలనీలో రోడ్డు నెం:- 29,30 ,31 లో సుమారు 55.00 లక్షలతో కూడిన సి.సి రోడ్డును నిర్మించి అక్కడ కాలనీవాసులకు ముంపుకు గురి కాకుండా శాశ్వత పరిష్కారం చూపినందుకు కాలనీవాసులు,మహిళలు జి హెచ్ ఎం సి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి కి పూలమాల వేసి, మంగళహారతులతో ఘన స్వాగతం పలికికారు. అనంతరం నిర్మించిన సి సి రోడ్డును కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..ముందుగా రోడ్డు నిర్మించుటకు సహకరించిన ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఐ ఏ స్ కు మరియు జిహెచ్ఎంసి సిబ్బందికి, అదేవిధంగా రోడ్డు నిర్మించుటకు ముందు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి శాంక్షన్ ఇచ్చి నిర్మించినందుకు జలమండలి అధికారులకు, అదేవిధంగా సహకరించిన కాలనీవాసులకు నరసింహారెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు..మహిళలందరూ ఆరు నెలల క్రితం నా కార్యాలయం వద్దకు వచ్చి మా వినాయక నగర్ లో రోడ్డు నెం: 29,30, 31 రోడ్ల సమస్య సమస్య గత 10 సంవత్సరాల నుండి చిన్న వర్షం పడిన ముంపుకు గురికావడం,రోడ్లన్నీ చెరువుల తలపించడంతో తీవ్ర సమస్య ఎదుర్కొంటున్నామని మీ ద్వారా మా సమస్య పరిష్కరిస్తారని నమ్మకంతో వచ్చామని వారు అనడంతో నేను మరుసటి రోజు అక్కడికి వెళ్లి సమస్యను చూసి వెంటనే జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లడం, సమస్య ను వివరించడంతో,రోడ్డు నిర్మాణానికి సాంక్షన్ చేశారు అని కార్పొరేటర్ అన్నారు. అదేవిధంగా భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ కూడా 20 సంవత్సరాల క్రితం నిర్మించిన పైప్లైన్ కావడంతో జలమండలి అధికారులకు కూడా ఎస్టిమేషన్ పెట్టడం ద్వారా శాంక్షన్ కూడా వెంటనే రావడంతో నూతన డ్రైనేజీ లైన్లు నిర్మించి సి.సి రోడ్లను కూడా నిర్మించుకోవడం సంతోషంగా ఉంది అని ఆయన అన్నారు. వినాయక్ నగర్ కాలనీలో నా వంతు కృషిగా అభివృద్ధి ధ్యేయంగా హనుమాన్ మార్గ్ అని నామకరణం చేసుకున్న రాజరాజేశ్వరి కాలనీ నుండి చర్చి వరకు ఉన్న సి.సి రోడ్డును సుమారు రూ: 94.00 లక్షలతో నిర్మించుకోవడం, అదేవిధంగా వినాయక నగర్



ఫేస్ -2లో విష్ణునగర్ కాలనీకి కనెక్టివిటీగా ఉండే రోడ్డు నిర్మాణం సరైన లెవెల్స్ లేకపోవడంతో ఆ రోడ్లలో కూడా చిన్న వర్షానికి ముంపుకు గురై అక్కడ కూడా కాలనీవాసులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, మా పార్టీ నాయకుల సపోర్ట్ తో ధర్నా చేసి, ఆ బూడిదలో నీళ్లు నిలిచిన ప్రాంతంలో మొక్కలు నాటి మరి అధికారులను మేలుకొల్పి రోడ్డును నిర్మించుకొని ఎంత పెద్ద భారీ వర్షాలు పడిన నీటి చుక్క ఆగకుండా వెళ్లే విధంగా రోడ్లను నిర్మించి ప్రధాన సమస్యలను పరిష్కరించడం జరిగిందని కార్పొరేటర్ తెలిపారు.. అభివృద్ధి పనులను ఇలా చెప్పుకుంటూ పోతే డివిజన్లోని వివిధ కాలనీలో 10,15,20 సంవత్సరాల నుండి ఉన్న సమస్యలను రోడ్డు నిర్మాణం చేయకుండా, కోర్టు కేసులు, కాలనీవాసుల మధ్య సమన్వయం లేకుండా పెండింగ్లో ఉన్న సమస్యలన్నీ ఒక్కొక్కటిగా పరిష్కరించి అభివృద్ధి చేసి చూపిస్తానని ఇచ్చిన మాట నిరూపించుకున్నానని, ఇంకా నెలరోజుల పదవీకాలంలో చేపట్టబోయే సుమారు రూ: 10 కోట్ల నిధులతో కూడిన అభివృద్ధి పనులను పూర్తి చేయబోతున్నామని తెలుపుటకు సంతోషంగా ఉంది అని కార్పొరేటర్ నరసింహారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘ సభ్యులు కళ్లెం శంకర్ రెడ్డి,పి.కొండల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి,రాజేష్ గౌడ్,సాయి రామ్ గౌడ్, యుగంధర్ రెడ్డి,రాము, శర్మ,రవీందర్ రెడ్డి, జంగారెడ్డి, ధనుంజయ గౌడ్ మరయు కాలనీ మహిళలు హేమలత, నిర్మల, అలివేలు, బాలమణి, అనురాధ, సౌజన్య, సంపూర్ణ, పద్మ,నాగేశ్వరి,కమల, సరస్వతి, మమతా, పద్మ, లక్ష్మి, నవ్య, రాధిక, లలిత మరియు వివిధ కాలనీ అధ్యక్షులు రుక్మారెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, ప్రమోద్ రెడ్డి మరయు బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి

- ద్విచక్ర వాహనాలు నడుపుతున్నప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ను ధరించాలి
- ఆరైవ్ ఆలైవ్ కార్యక్రమంలో వాహనదారులకు పలు సూచనలు చేసిన సైబరాబాద్ సీపీ రమేష్ రెడ్డి



**కూకట్ పల్లి, జనవరి 23 (క్రైమ్ మిర్రర్) :** వాహనాలు నడిపేటప్పుడు క్షేమంగా ఇంటికి వెళ్లాలి అంటే తప్పనిసరిగా ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని సైబరాబాద్ సీపీ రమేష్ రెడ్డి అన్నారు. నేడు కూకట్ పల్లి రంగదాముని చెరువు వద్ద కూకట్ పల్లి పోలీసుల ఆధ్వర్యంలో ఆరైవ్ ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవన విధానంలో మార్పు రావడం, సరైన నిద్ర లేకపోవడం, తొందరగా వెళ్ళాలి అనే ఆలోచన వల్లే ఈ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని అన్నారు. మానవ ప్రాణం ఎంతో విలువైనదని దానిని కాపాడుకోవడం అదేవిధంగా తనపై ఆధారపడి ఉన్న కుటుంబాన్ని రక్షించుకోవడం వారి బాధ్యత అని గుర్తు చేశారు. స్టార్ట్ ఎర్లీ, గో స్లోలీ, రీచ్ సేఫ్లీ అనే నినాదాన్ని గుర్తు పెట్టుకొని ప్రయాణాన్ని సాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో







భాగంగా వాహనాలు నడుపుతూ హెల్మెట్ ధరించని వారికి బసంతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అజయ్ రాయుడు హెల్మెట్స్ అందజేయడంతో ఆయనను అభినందించారు. హెల్మెట్ పెట్టుకుని వాహనాన్ని నడిపితే జుట్టు రాలిపోతుంది అని పెట్టుకోకుండా వెళితే ప్రాణాలకే ప్రమాదం పొంచి ఉంది అని అన్నారు. విద్యార్థులు, యువత ఎక్కువగా ఈ ప్రమాదాల బారిన పడుతున్నారని దీనిని గమనించి ఈ కార్యక్రమాలను ప్రత్యేక శ్రద్ధతో నిర్వహిస్తున్నామని వెల్లడించారు. అనంతరం వాహనదారులకు హెల్మెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జోన్ డిసిపి రీతి రాజ్, మేడ్చల్ ట్రాఫిక్ డిసిపి రంజన్ రత్నకుమార్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శీను బాబు, అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# కూకట్ పల్లి రంగరాదాముని చెరువు వద్ద రోడ్డు భద్రత అవగాహన సదస్సు

- వాహనదారులకు పలు సూచనలు చేసిన సైబరాబాద్ సీపీ రమేష్ రెడ్డి

**కూకట్ పల్లి, జనవరి 23 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలో గల రంగధాముని చెరువు వద్ద కూకట్ పల్లి పోలీస్ ఇన్స్పెక్టర్ కెవి సుబ్బారావు, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, మున్సిపల్ ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రమాదాలు, భద్రత గురించి క్లుప్తంగా తెలియజేశారు. కాలం విలువైనది ప్రాణం బహు విలువైనది వాటి గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ చేస్తున్న సమయంలో ముఖ్యంగా హెల్మెట్లు, సీట్ బెల్టులు, రాంగ్ రూట్లో వెళ్లకుండా వేగాన్ని నిరోధించి నెమ్మదిగా వెళ్లండి ప్రాణాలు రక్షించుకోండి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఎస్సైలు రామకృష్ణ, చంద్రశేఖర్, దీక్షిత, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ పాల్గొన్నారు. అనంతరం రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి కమిషనర్ రమేష్ రెడ్డి కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు శ్రీధర్ రావు, సూర్యనారాయణ, జి ప్రసాద్, రమేష్, కెవి రావు, సాయి, సతీష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.ద

# ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులచే ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు కీలకమని, 18 ఏళ్లు నిండిన ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలని విద్యార్థులకు వివరించారు.అలాగే ఎన్నికల్లో నిస్వార్థంగా, భయభ్రాంతులు లేకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, నూతనకల్ సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, ఎంపీ ఓ శశికళ, ఎంఈఓ రాముల నాయక్, పంచాయతీ కార్యదర్శులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# గోపాలనగర్‌లో హైడ్రా విస్తృత చర్యలు

- గత పది సంవత్సరాల బిఆర్ఎస్ నాయకుల కబ్జాల నుంచి గోపాల్ నగర్ కు విముక్తి
- కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు
- పార్కు స్థలాలు కబ్జాల నుంచి విముక్తి... కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుడు గాదే శివ

**కూకట్ పల్లి, జనవరి 23 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గంలోని గోపాలనగర్ ప్రాంతంలో శుక్రవారం ఉదయం నుంచి హైడ్రా బృందం విస్తృతంగా చర్యలు చేపట్టింది. 10 సంవత్సరాలుగా కబ్జాలకు గురైన విలువైన ప్రభుత్వ పార్కు స్థలాలను గుర్తించి, వాటిని కబ్జాల నుంచి విముక్తి చేసే కార్యక్రమాన్ని హైడ్రా అధికారులు విజయవంతంగా నిర్వహించారు. టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కుకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ సుమారు పదిహేను రోజుల క్రితం గోపాలనగర్‌లో పర్యటించి, కాలనీలోని సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పార్కులపై జరుగుతున్న అక్రమ కబ్జాలను గుర్తించి, ఆ విషయాన్ని హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి తెలియజేసి, తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కృషికి ఫలితంగా హైడ్రా అధికారులు రంగంలోకి దిగి, కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను కబ్జాల నుంచి విముక్తం చేశారు. గత పదేళ్లుగా అక్రమంగా ఆక్రమించబడిన ఈ భూములను ప్రజా వినియోగానికి కాపాడాలనే లక్ష్యంతో ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. భవిష్యత్తులో ఈ స్థలాలను పార్కులు, ప్రజలకు అవసరమైన సదుపాయాల కోసం వినియోగించనున్నట్లు పేర్కొన్నారు. ఈ విజయవంతమైన చర్యలకు సంబంధించి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్ కి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, అలాగే హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి స్థానిక కాంగ్రెస్ నాయకుల



ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమం విజయవంతంగా సాగేందుకు సహకరించిన అడ్వకేట్ సంఘ సంస్కర్త రాధాకృష్ణ కి, లోకల్ నాయకులు ఆర్కే, సుధీర్, శివరాం, అజయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్, కిలారి బాబు, మధు, సాంబశివరావు, శ్రీనివాస్ రావు, యకనారాయణ, భాను, చైతన్య, జాలిపత్రి శ్రీకాంత్, స్థానిక ప్రజలు తదితరులు, కార్యకర్తలకు పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు. గోపాలనగర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రజల్లో హర్షాతిరేకాలను వ్యక్తం చేస్తూ, ప్రభుత్వ భూముల రక్షణ దిశగా కీలకమైన అడుగుగా నిలిచిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# నేతాజీ యువజన సమాఖ్య కృషి అభినందనీయం.

- 50 సంవత్సరాలు దాటిన సేవా కార్యక్రమాలు చేయడంలో ముందు.
- సంస్థాన్ నారాయణపురం తహసిల్దార్ పి.శ్రీనివాసరెడ్డి.



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 23(క్రైమ్ మిర్రర్):** సంస్థాన్ నారాయణపురం గ్రామంలో యువతను మేల్కొల్పాలని ఉద్దేశంతో నేతాజీ యువజన సమాఖ్య చేస్తున్న పనులు అభినందనీయమని తహసిల్దార్ పి.శ్రీనివాస్ రెడ్డి అభిప్రాయపడ్డారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నేతాజీ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలను రెండు రోజులు నిర్వహించారు. అందులో భాగంగా రెండవ రోజు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా శుక్రవారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కబడ్డీ పోటీలలో విజయం సాధించిన వారికి బహుమతులు అందజేసే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి,ఎస్సై జగన్ లు హాజరయ్యారు. కబడ్డీ పోటీల్లో మొదటి విజేతగా ఫ్రెండ్స్ యూత్ రెండో విజేతగా శాలివాహన సంఘం జట్లు నిలిచాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏడు పదుల వయసు దాటిన ఒక యువజన సంఘాన్ని ఏర్పాటు చేసి నిరంతరం సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం గొప్ప విషయమని అభిప్రాయపడ్డారు. యువత మద్యం గంజాయి మత్తులో పడకుండా క్రీడలు నిర్వహించి వాటినుండి దూరంగా ఉంచేలా ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. యువత కూడా నేతాజీ యువజన సమాఖ్యను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన సమాఖ్య ప్రధాన సలహాదారు మాజీ సర్పంచ్ దేశిడి నరేందర్ రెడ్డి, అధ్యక్షుడు రుద్ర రాములు,ప్రధాన కార్యదర్శి పబ్బు మాధవులు, కట్ల పద్మాచారి, స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, మాజీ ఎంపీపీ గుత్తా ఉమాదేవి,బచ్చనగోని గాలయ్య, ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, రాపర్తి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్ఆర్ హైస్కూల్ లో వైభవంగా వసంత పంచమి వేడుకలు

- వేద మంత్రోచ్చారణలతో సరస్వతి దేవి పూజ
- రాత పలకలు అందజేసి అక్షరాభ్యాసం చేయించిన ప్రిన్సిపాల్
- అతి పవిత్రమైన రోజు వసంత పంచమి
- అక్షరాభ్యాసం చేయించిన విద్యార్థుల తల్లితండ్రులు







**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** మునుగోడు మండల కేంద్రంలోని ఎస్ ఎస్ ఆర్ హైస్కూల్ లో వసంత పంచమి వేడుకలు వైభవంగా జరుపుకున్నారు..ఈ సందర్భంగా సరస్వతి దేవి పూజ నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాదగోని బిక్షం గౌడ్ ,కరస్పాండెంట్ అనురాధ విద్యార్థులకు రాత పలకలు అందజేసి అక్షరాభ్యాసం చేయించారు...అర్చకులు బొల్లోజు శ్రీకాంత్ చార్యులు వేద మంత్రోచ్చారణలతో విద్యార్థిని విద్యార్థులకు సరస్వతి దేవి యొక్క ఆశీస్సులు దీవెనలు అందించారు..విద్యార్థుల తల్లితండ్రులు తమ పిల్లలకు అక్షరాభ్యాసం చేయించి ఆనందం పంచుకున్నారు...విద్యార్థుల తల్లితండ్రులు మాట్లాడుతూ పాఠశాలలో వసంత పంచమి సందర్భంగా సరస్వతి దేవి పూజ నిర్వహించి విద్యార్థులకు వేద మంత్రాల మధ్యలో అక్షరాభ్యాసం నిర్వహించడం మాకు సంతోషం గా ఉందని ఆనందం వ్యక్తం చేశారు..ప్రిన్సిపాల్ మాదగోని బిక్షం గౌడ్ మాట్లాడుతూ హిందువులు వసంత పంచమి అతి పవిత్రమైన రోజుగా భావిస్తారు..విద్య అనేది దైవంతో సమానం అన్నారు..విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఎదగాలని కోరారు.ఉపాధ్యాయులు జంగిలి నరసింహ, కోటి, నరసింహ, మనోహర్, అశోక్, వెంకటేశ్వర్లు, సాగర్, రాజేశ్వరి, మౌనిక, షమీమ్, లావణ్య, స్రవంతి,రమ్య, ,విద్యార్థుల తల్లితండ్రులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

## మృతురాలి కుటుంబానికి బియ్యం పంపిణీ

**నూతనకల్( క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని యడవెల్లి గ్రామానికి చెందిన ఏర్పుల ఎల్లమ్మ ఇటీవల మృతి చెందారు. నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ ఆదేశాల ప్రకారం తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గాజుల తిరుమల్ రావు నేతృత్వంలో శుక్రవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అనంతరం100 కేజీల బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జటంగి సరిత కృష్ణ,వార్డ్ మెంబర్ ఏర్పుల వెంకన్న మాజీ సర్పంచ్ కొచ్చర్ల బాబు,రైతు సమితి మాజీ కోఆర్డినేటర్ తూముల వెంకటేశ్వర్ రావు ,బి.ఆర్.ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బొడ్డు వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు

-నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు దేప శ్యాంసుందర్ ముదిరాజ్



**చౌటుప్పల్.జనవరి 23. క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మండలం, దండు మల్కాపూర్ గ్రామంలో నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు దేప శ్యాంసుందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సంఘం ఆవరణలో ఘనంగా నేతాజీ జయంతి వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా దేప శ్యామ్ సుందర్ మాట్లాడుతూ... జననమే తప్ప మరణం తెలియని వీరుడు దేశ స్వాతంత్రం ఉద్యమంలో అత్యంత కీలక పాత్ర పోషించి నాకు రక్తాన్ని ఇవ్వండి మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను అనే నినాదాన్ని దేశం నలుమూలల నేతాజీ వినిపించడన్నారు. స్వాతంత్ర ఉద్యమానికి వేలాది మంది సైనికులని ఏర్పాటు చేసి భారతవనీలో దేశభక్తిని రగిలించి ఆజాద్ హిందూ ఫ్జ్ దళాన్ని స్థాపించి ఆంగ్లేయులు గుండెల్లో వణుకు పుట్టించిన భారతమాత ముద్దుబిడ్డ నేతాజీ సుభాష్ దేశానికి చేసినా సేవలను ఎన్నటికీ మరువలేనివని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి ముదిగొండ మహేష్, ఉపాధ్యక్షులు రాచర్ల ఈశ్వర్, గ్రామ ఉపసర్పంచ్ మీసాల నరసింహ్మా,మాజీ అధ్యక్షులు ఈడ్దుల ఐలయ్య యాదవ్, మునుకుంట్ల నర్సింహ్మా గౌడ్,ఈడ్దుల హరిప్రసాద్,పబ్బు శ్రీనివాస్ గౌడ్,మొగిలి మహేందర్ రెడ్డి,మాజీ ప్రధాన కార్యదర్శులు ఈడ్దుల మస్తాన్ బాబు యాదవ్, నెల్కికంటి హరిప్రసాద్,వార్డు మెంబర్ ఈడ్దుల ఇంద్రసేన యాదవ్,బాడీ సభ్యులు కంచర్ల మధుసూదన్ రెడ్డి,దౌడీ రాజేష్, కలగోని వెంకటేష్,ఈడ్దుల నరేష్, బాతరాజు శివకృష్ణ,సంఘ సీనియర్ సభ్యులు పటేల్ వెంకటరెడ్డి,గోపానబోయి నాగేష్,దౌడి పెద్ద యాదగిరి,గుండ్ల అశోక్, ఈడ్దుల బాబు యాదవ్ సిల్వేరు వెంకటేష్,సుక్క కృష్ణ,దౌడి వేంకటేష్ ఈడ్దుల కేశవ్,ఎల్లంకి సురేష్ నెల్కికంటి గురుప్రసాద్ ఈడ్దుల పరమేష్,ఈడ్దుల గణేష్, నెల్కికంటి శ్రీకాంత్,ఒంటెద్దు రాజు బుర్ర శివ కుమార్ గౌడ్,దౌడి లింగస్వామి గుండ్ల లింగస్వామి, నెల్కికంటి శ్రీకాంత్,చందుపట్ల సాయి నేత,బుర్ర విజయ్ గౌడ్ పక్కిరు ప్రభాకర్ రెడ్డి,ఈడ్దుల రాజేష్,బుర్ర శ్రీకాంత్,ఈడ్దుల సాయి కిరణ్,సిల్వేరు సాయి, సందగళ్ళ నవిన్,కంచర్ల నవీన్ రెడ్డి,ముదిగొండ నరేష్ తిరుమలేష్ దేప అరుణ్,బాలు తదితరులు పాల్గొన్నారు.



## గణతంత్ర వేడుకల ఏర్పాట్లు పూర్తి చేయాలి: జిఎం రాధాకృష్ణ

**మందమర్రి, జనవరి 23 (క్రైమ్ మిర్రర్) :** మందమర్రి ఏరియా సింగరేణి హై స్కూల్ గ్రౌండ్‌లో ఈ నెల 26న నిర్వహించనున్న గణతంత్ర వేడుకల ఏర్పాట్లను ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాట్ల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి, అవసరమైన సూచనలు, సలహాలు అందజేశారు. గణతంత్ర వేడుకలను ఘనంగా, క్రమబద్ధంగా నిర్వహించాలని జీఎం సూచించారు. వేడుకలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జాతీయ పండుగను ఎలాంటి లోపాలు లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ టు జీఎం జి.ఎల్. ప్రసాద్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ భూ శంకరయ్య, మందమర్రి ఏరియా డీజీఎం (పర్సనల్) అశోక్, డీజీఎం ఏరియా స్టోర్స్ దూప్ సింగ్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ, సివిల్ ఎస్ఈ శ్రీధర్,మందమర్రి ఏరియా సీనియర్ అధికారులు పాల్గొన్నారు.



## క్రీడాకారులకు జెర్సీలు అందజేసిన స్పోర్ట్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు, టిఆర్కేఎస్ మండల అధ్యక్షులు సిలివేరు సైదులు

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 23(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నేతాజీ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీలలో టి ఆర్ కె ఎస్ ఫ్రెండ్స్ యూత్ తరఫున పోటీ చేసిన క్రీడాకారులకు జెర్సీలను (టీషర్టులను) క్రీడాకారులకు స్పోర్ట్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు, టి ఆర్ కే ఎస్ మండల అధ్యక్షులు సిలివేరు సైదులు గ్రామ ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి తో కలిసి క్రీడాకారులకు అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా సిలువేరు సైదులు మాట్లాడుతూ యువత చెడు మార్గం నడవకుండా క్రీడల వైపు మల్లాలని మంచి శరీర దారుణ్యాన్ని సంపాదించాలని మానసిక ఒత్తిడిని తొలగించడానికి క్రీడలు చేస్తాయని క్రీడలు కులమత బేధాలు లేకుండా అందర్నీ ఒకటి చేస్తాయని క్రీడలు స్ఫూర్తినిస్తాయని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ బల్గూరి శివ,సికిల మెట్ల ప్రభాకర్,బద్దుల మురళి గొల్లూరి సత్యనారాయణ, యశ్వంత్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి విద్యాలయంలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం),జనవరి 23:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో శుక్రవారం రోజున వసంత పంచమి సందర్భంగా సరస్వతి విద్యాలయంలో వేదశ్రీ పండితులు మూటకొండూరు కార్తీక్ శర్మచే చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. ఈ వసంత పంచమి విశిష్టతను అలాగే సరస్వతి దేవి గొప్పతనాన్ని కార్తీక్ శర్మ చిన్నారుల యొక్క తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తొర్ర విష్ణు,ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య మాట్లాడుతూ విద్య వలన విజ్ఞానం మరియు చైతన్యం కలుగుతాయని విద్య యొక్క గొప్పతనాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కే ఐలయ్య, ఉపాధ్యాయులు చెరుకు విష్ణు, సుధాకర్ ,యాసిన్ ,లలిత, సంతోష,మహేశ్వరి, ఉపేంద్ర,సంధ్య,మాధవి,గంగ ,లక్ష్మి, రేణుక, కృష్ణవేణి, లావణ్య మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## నవాబ్ పేట్ సర్పంచ్ గాజుల గూడెం నర్సింహా రెడ్డి.

**నవాబ్ పేటలో ఆక్వాల్ బై ప్రిన్స్ షోరూమ్ ప్రారంభం**

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** యువత స్వయం శక్తితో ఎదిగి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని నవాబ్ పేట్ సర్పంచ్ గాజుల గూడెం నర్సింహా రెడ్డి అన్నారు. నవాబ్ పేట్ మండల కేంద్రంలో ఆక్వాల్ బై ప్రిన్స్ షోరూమ్ ని సర్పంచ్ నర్సింహా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత తల్లిదండ్రుల పైన ఆధారపడకుండా ఉద్యోగ వ్యాపార రంగాల్లో రాణిస్తూ స్వయంకృషితో ఎదగాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,దుకాణ యజమాని హోం ప్రకాష్,కంపెనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

